


కళ్ళముందు కథలు

సూర్య
www.suryaa.com


# ప్రజ్ఞ

suryaapragnamagazine@gmail.com

బుధవారం 26 మార్చి 2025

పేజీలు 8





# అంతరిక్షం నుంచి అవనికి...

DSC/TET SPECIAL

జాగ్రఫీ

తెలుగు సాహిత్యం

బయాలజీ



తెలంగాణా బడ్జెట్

ప్రజ్ఞ సంచిక కోసం

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



జనరల్ స్టడీస్


# టిజిపిఎస్‌సి పరీక్షల ప్రత్యేకం

# కళ్ళముందు కథలు...!

**జీవితంలో ప్రతీదీ వేగవంతంగా జరగదు. దానికో సమయం ఉంటుంది. ఆ సమయానికే అవి జరుగుతాయి. అందుకే దేనికయినా టైమ్ రావాలి అని పెద్దలు అంటారు. ప్రయత్నానికి-సాధనకు మధ్య ఉండేది కఠోర శ్రమ కావచ్చును లేదా ఓర్పు కావచ్చును లేదా అనేక ప్రతికూల పరిస్థితులు కావచ్చును, ఏవైనా గానీ, తట్టుకొని నిలబడగలగాలి. కానీ, చాలా మంది మధ్యలోనే అస్త్ర సన్యాసం చేసి పారేస్తారు. తట్టుకొని నిలబడేవారికి మరియు అస్త్ర సన్యాసం చేసేవారికి తేడా ఏమిటో తెలుసా? దీనికి ఒకే ఒక్క సమాధానం ఓర్పు లేకపోవటం. ఓర్పు గనుక ఉంటే జీవితంలో గొప్ప మార్పు సంభవిస్తుంది. ఇప్పుడు ఓ ఇద్దరి ముగ్గురి కళ్ళముందు కథల గురించి చెప్పుకుందాం రండి.**

**టిజిపిఎస్‌సి : గ్రూప్-1 టాపర్స్ లో ఒకరు :**

ఇతని వద్ద ఎంత ఓర్పు ఉందో తెలుసా? టన్నుల కొద్దీ. దీనికి తగ్గట్టుగానే ఒక గ్రూప్-1 మెయిన్స్‌కు రెండు మూడు సార్లు ప్రిలిమ్స్ రాసే పరిస్థితులు ఈ గ్రూప్-1 నోటిఫికేషన్‌కి మాత్రమే వచ్చిన విచిత్రం. అయినా తను తన పోటీ పరీక్షల జర్నీ సాగేకొద్దీ ధైర్యాన్ని నింపుకున్నారు తప్ప అధైర్యపడలేదు. టార్గెట్ పైనే ఫోకస్ చేసుకుంటూ వెళ్ళారు. ఒక సంవత్సరం కాదు ఐదు సంవత్సరాలు పట్టినా గ్రూప్-1 కొట్టే తీరాలి అన్న కసితో చదివారు శ్రీరంగనాథ్. అతను ఇలా అన్నారు .. " అనేక పుకార్లు, గందరగోళాల మధ్య గ్రూప్-1 ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ ఎగ్జాం జరిగింది. ఎగ్జాం ఉండనీ, ఉండక పోనీ, రెండు లేదా మూడు సార్లు అయినా రాద్దాం, కంప్లీట్ ప్రిపరేషన్‌తో హండ్రెడ్ పర్సెంట్ ఇద్దాం... ఇదే నా టార్గెట్ ఉండింది. కనుకనే నేను ఈ విజయాన్ని సాధించ గలిగాను". నిజానికి పాపం గ్రూప్-1 ప్రకటన వెలువడినప్పటి నుండి అత్యధిక స్కోరు సాధించి ప్రథమ స్థాయిలో నిలబడే వరకు చాలా టఫ్ జర్నీ సాగింది. ఇలా ఏ గ్రూప్-1 పరీక్షలకి జరగలేదు. తను ఎంతో పేషన్సీతో, నమ్మకంతో నిలబడినారు. కనుకనే ఇప్పటి విజయం. నేను ఎప్పుడూ మీకు ఒకటి చెపుతుంటాను. విజయం సాధించడానికి చేసే జర్నీ చాలా ముఖ్యమయినది. కానీ దురదృష్టవశాత్తు ఈ జర్నీనే చాలా డిస్ట్రబెన్స్‌గా సాగింది. అయినా వేచిచూచి విజయాన్ని కైవసం చేసుకోవడం అంటే మామూలు విషయం కాదు. పరీక్ష ప్రిపరేషన్ ఒకపక్క మరియు ఎగ్జామ్స్‌కి సంబంధించిన అవరోధాలు మరో పక్క వెరసి నిలబడి విజయం సాధించడం గొప్ప ఘనకార్యం. సిరివెన్నెల సీతారామశాస్త్రిగారు ఒక మాట అంటారు..."తరలి రాద తనే వసంతం, తన దరికి రాని వనాల కోసం". అంటే మనం వేచి ఉండే ఓర్పు కావాలి, విజయాలు వాటంతట అవే వస్తాయి. ఒకటి మాత్రం నిజం.



శ్రీరంగనాథ్ గ్రూప్-1 టాపర్స్‌లో ఒకరు
హరవర్ధన్‌రెడ్డి, గ్రూప్-2 టాపర్

గవర్నమెంట్ జాబ్ ఇపుడున్న రకరకాల పరిస్థితుల దృష్ట్యా ఓవర్ నైట్‌లో రాదు. ఖచ్చితంగా టైమ్ పడుతుంది. దీనికి సిద్ధమయిపోవాలి. ఒకవేళ అంత ఓర్పు, పరిస్థితులు మనవద్ద లేకపోతే ప్లాన్-బి కి వెళ్ళి పోవడం మంచిది. ఎగ్జాం ఆలస్యం అయిందని, పేపర్ లీకేజీలని, పరీక్షలు వాయిదా పడుతున్నాయని నెర్వస్‌కి లోను కాకూడదు. పరులపై ఎలా పడితే అలా సోషల్ మీడియా వేదికగా నిందలు వేయకూడదు. అస్సలు బ్యాలెన్స్ తప్పకూడదు. ఎందుకంటే మనం ఎంతో ఓర్పు ఉండాల్సిన గవర్నమెంట్ జాబ్‌లోకి వెళ్ళబోతున్నాము. రేపు జాబులో డీల్ చేయవలసినవి సవాలక్ష ఉంటాయి. జాబ్‌ని సాధించడమే కాదు దానిని కొనసాగించవలసిన అవసరం కూడా ఉంది. ఎందుకంటే జాబ్‌ని మధ్యలో వదిలివేయలేము. అప్పుడు మనం వదిలివేయాలన్నా మనపై ఆధారపడిన భార్య లేదా భర్త మరియు పిల్లలు, అమ్మ-నాన్న ఇలా బ్యాగేజీ ఉంటుంది. కాలంతో రాజీ పడవలసిందే.

**పరీక్ష వాయిదా పడినప్పుడల్లా రెండింతలు కసితో చదివా : హరవర్ధన్‌రెడ్డి, గ్రూప్-2 టాపర్**

తను చదివింది బి.టెక్., కంప్యూటర్స్. సాఫ్ట్‌వేర్ వైపు వెళ్ళకుండా, కష్టమైనా, ఇష్టమయిన పని చేయడానికి సిద్ధమయ్యారు హర్షవర్ధన్. తండ్రి కోదాడ గవర్నమెంట్ జూనియర్ కాలేజి ప్రిన్సిపల్. తను తన బిడ్డకు సరైన గైడెన్స్ ఇచ్చారు. ఈ గైడెన్స్ హర్షవర్ధన్‌కి ఉపయోగపడినప్పటికినీ, తన స్వంత ప్రిపరేషన్ స్కీంని కూడా అప్లయ్ చేసారు. పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో ఫ్యామిలీ గైడెన్స్ ఇవ్వవచ్చు మరియు ఆర్థికంగా ఆదుకోవచ్చు గానీ కష్ట పడాల్సింది ఉద్యోగార్థులే కదా!

హరవర్ధన్ ఫ్రెష్ కంప్యూటర్ గ్రాడ్యుయేట్. మొదటిసారి గ్రూప్-2 రాసి ఘనమయిన మొదటి ర్యాంకు సాధించారు. తను ఇలా అంటున్నారు... **" మనం చదివే సబ్జెక్టులోని ప్రతి అంశం దానియొక్క మూలాలు నుండి రావాలి. ఇందుకొరకు ప్రశాంతంగా చదవాలి. ప్రతి విషయం చదవాలి. సిలబస్ దగ్గర పెట్టుకొని ఎంతవరకున్నదో అంతే చదవాలి"** అన్నారు హరవర్ధన్.

అంతేకాదు గ్రూప్-2 పరీక్ష కూడా సాఫీగా సాగలేదు. వాయిదాల పరంపరలో నడిచింది. మరి ఇలాంటి గడ్డు పరిస్థితిని మీరు ఎలా ఎదుర్కొన్నారు అని అడగగా "పరీక్ష వాయిదా పడినప్పుడల్లా నాలో కసి పెరిగింది. అది ప్రిపరేషన్‌ను మూడింతల రెట్లు పెంచేది" అని తను అంటుంటే నేటి కాంపిటేటివ్ యువత ఈ కసిలోంచి కొంతయినా స్ఫూర్తి పొందాలని ఆశిస్తున్నాను. మీరొక విషయం గమనించారా?

గ్రూప్-1 టాపర్స్ తల్లిదండ్రులైనా, గ్రూప్-2 టాపర్స్ తల్లిదండ్రులయినా తమ బిడ్డలు సాధించిన ఈ ఘన విజయాన్ని చూసి పొంగిపోతున్నారు. ఎమోషన్‌తో కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్నారు. కారణం వాళ్ళు కష్టపడి చదివిన చదువుకి వీరు ప్రత్యక్ష సాక్షులు కనుక. ఇప్పటి రోజుల్లో పోటీ పరీక్షల ప్రిపరేషన్ అనేది చాలా టఫ్ జర్నీ. దీనిని ఎంచుకున్నపుడే అన్నింటికీ సిద్ధం కావాలి. మధ్యలో అస్త్ర సన్యాసం చేయకూడదు. చేస్తే సమయం నిరుపయోగం అవుతుంది. ఫలానా వాళ్ళకి ర్యాంక్ వచ్చింది, ఫలానా వాళ్ళు జాబ్ కొట్టారు, మనమూ కొట్టేద్దాం అంటే కుదరదు. కామన్ ఫినామినీగా కొన్ని లక్షణాలు ఉండాలి.

**ఎ)కొండంత ఓర్పు (బి) బ్యాలెన్సింగ్ (సి) పాజిటివిటి (డి) కష్టపడేతత్వం (ఇ) సోషల్ మీడియాకి దూరం (ఎఫ్) సిలబస్ ప్రకారం ప్రీవియస్ ప్రశ్నాపత్రాలు పరిశీలిస్తూ ప్రిపేర్ అవడం.** ఈ ఆరు సూత్రాలను వాళ్ళు ఖచ్చితంగా ఫాలో అయ్యారు కాబట్టే నేడు విజేతలయ్యారు.

గవర్నమెంట్ జాబులు వస్తాయి. అయితే వాటి సాధనకు అనేక ప్రతికూల పరిస్థితుల మధ్యన జర్నీ చేయాలి. కనుక ముందే ధృఢ చిత్తముతో నిర్ణయాలు తీసుకుంటే, తీసుకొని దిగితే మాత్రం ఖచ్చితంగా గొప్ప సర్కారీ నౌకరీని సాధిస్తారు.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



**దక్షిణ అమెరికా ఖండం**

- $12^{0}28'$ ఉత్తరం నుండి $55^{0}59'$ దక్షిణ అక్షాంశాలు మరియు $28^{0}51'$ పశ్చిమం నుండి $91^{0}$ పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉన్నది.
- ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఖండం.
- మొత్తం దేశాల సంఖ్య 13
- ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో 12% ఆక్రమించుకొని ఉంది.
- త్రిభుజాకృతిలోనూ, ఆకు ఆకారంలోనూ ఉన్న ఖండం.
- దీనినే పక్షి ఖండము అని కూడా పిలుస్తారు.
- దీనిని లాండ్ ఆఫ్ సూపర్ లేటివ్ అని, అతిగా ఉన్న ఖండము అని పిలుస్తారు.
- ప్రపంచంలో అత్యధిక ఎత్తులో ఉన్న రాజధాని నగరం 'లాపాజ్' బొలీవియా రాజధాని.
- భూ పరివేష్టిత దేశాలు - బొలీవియా (పెద్దది), పరాగ్వే
- పశ్చిమార్ధ గోళంలో అతిపెద్ద దేశం బ్రెజిల్
- దక్షిణార్ధగోళంలో అతి ఎక్కువ జనాభా గల నగరం మెక్సికన్ సిటి
- 3వ అతి ఎక్కువ జనాభా గల నగరం సావోపాలో (బ్రెజిల్)
- మధ్యధరా శీతోష్ణస్థితిప్రభలంగా గల ప్రాంతం శాంటియాగో (చిలీ)
- ప్రపంచంలో అత్యంత పొడి ప్రాంతం : అరికా (చిలీ) దీనినే ఘోస్ట్ టౌన్ అని పిలుస్తారు.
- ప్రపంచంలో పొడవైన పర్వతాలు - ఆండీస్ పర్వతాలు. ఇందులో ఎత్తైన శిఖరం అకాంగ్వా
- ప్రపంచంలో అత్యంతఎత్తులో ఉన్న జలపాతం ఏంజిల్స్(979 మీ.)
- ఈ జలపాతం కనైమా నేషనల్ పార్క్‌లో వెనిజులాలోని బోలివార్ రాష్ట్రంలోని గ్రాండ్ సబానా ప్రాంతంలో ఉన్నది.
- ప్రపంచంలో అత్యంత ఎత్తైన సరస్సు టిటికాకా. ఇది పెరూ, బొలీవియా యొక్క సరిహద్దులో ఆండీస్‌లో ఉన్నది.
- దక్షిణ అమెరికాలోని అతిపెద్ద సరస్సు మరకైబో సరస్సు.
- దక్షిణ అమెరికా ఖండ భూభాగంలో సూర్యుణ్ణి అనుసరించి వర్షపాతము. భిన్న శీతోష్ణస్థితులు అత్యధిక సంఖ్యలో వైవిద్యభరితమైన పక్షిజాతులు నివసించడం.
- మౌంట్ ఓజస్ డీసలాడో అనేది దక్షిణ అమెరికాలో ఎత్తైన క్రియాశీలత అగ్ని పర్వతము. ఇది అర్జెంటీనాలో ఉంది.
- గాలిపాగస్ దీవులు - ఈక్వెడార్ పశ్చిమాన ఫసిఫిక్‌లో ఉన్నాయి.
- గుయాక్విల్ సింధుశాఖ - ఈక్వెడార్ పశ్చిమాన పసిఫిక్ ఉంది.



పాదం సుధాకర్ ఫ్యాకల్టీ

# ఏపీపీఎస్సీ సమాచారం

**గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జాం షెడ్యూల్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) విడుదల చేసింది. మే 3వ తేదీ నుంచి మే 9 వరకు (ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు) పరీక్షలను నిర్వహిస్తారు. పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్, వివరాలకు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://psc.ap.gov.in/ చూడండి.

**డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మెయిన్స్ హాల్‌టికెట్లు విడుదల**

డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మెయిన్స్ పరీక్షల హాల్‌టికెట్లు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. మొత్తం 38 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టులకు మార్చి 26, 27 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయి.

**జూనియర్ లెక్చరర్ పరీక్షల షెడ్యూల్**

ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్, టీటీడీ, జూనియర్, డిగ్రీ లెక్చరర్ 2023 నోటిఫికేషన్‌కు సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పరీక్షలను 2025 జూన్ 16 నుంచి జూన్ 26వ తేదీ వరకు నిర్వహిస్తారు. వివరాలకు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https:// psc. ap.gov.in/ చూడండి.

**ఏపీపీఎస్సీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆన్సర్ కీ**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్క్రీనింగ్ పరీక్షకు సంబంధించి ప్రిలిమినరీ ఆన్సర్ కీ విడుదల చేసింది. ఈ ప్రిలిమినరీ ఆన్సర్ కీపై అభ్యరంతరాలను ఆన్‌లైన్ ద్వారా మార్చి 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు తెలియజేయవచ్చు. మార్చి 16న ఈ పరీక్ష నిర్వహించగా..7,620 మంది పరీక్షకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖలో 37 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ చేపట్టారు. వివరాలకు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https:// psc. ap.gov.in/ చూడండి.




# అంతరిక్షం నుంచి అవనికి...

**భారత సంతతి వ్యోమగామి సునీత విలియవమ్స్‌ను అంతరిక్షం నుండి తీసుకురావటానికి 'నాసా' మిషన్ చేపట్టినప్పటి నుంచి భారతీయులు ఎంతో టెన్షన్‌కు గురయ్యారు. దీనికి కారణం అంతరిక్షం నుండి తిరిగి వస్తూ కొలంబియా షటిల్ పేలిపోయిన దుర్ఘటనలో భారత సంతతి వ్యోమగామి కల్పనా చావ్లా మరణించిన దృశ్యం మదిలో మెదలటమే. అందుకే నాసా మిషన్ విజయవంతం కావాలని సునీత క్షేమంగా భూమికి చేరాలని అనేక విధాలుగా ప్రార్థించారు. ఎట్టకేలకు ఆ ప్రార్ధనలు ఫలించి సునీత క్షేమంగా చేరారు.**

ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములు సునీత విలియమ్స్, బారీ విల్మోర్ ఎట్టకేలకు భూమిపైకి తిరిగి వచ్చారు. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ ఐదుగురు వ్యోమగాములను భూమికి తీసుకువచ్చింది. ఐఎస్ఎస్ నుంచి విడిపోయిన డ్రాగన్ క్యాప్సుల్ దాదాపు 17 గంటల పాటు ప్రయాణించి.. ఫ్లోరిడాలోని సముద్రంలో దిగింది. భారత సంతతి వ్యోమగామి సునీత విలియమ్స్ డ్రాగన్ క్రూ నుంచి బయటకు వచ్చి ఆనందంతో అభివాదం చేయటంతో నాసా మిషన్ విజయవంతమైంది.

**తొమ్మిది నెలల నిరీక్షణకు తెర**


సునీత విలియమ్స్, బారీ విల్మోర్ కేవలం ఎనిమిది రోజుల మిషన్ కోసం ఐఎస్ఎస్‌కు వెళ్లారు. కానీ బోయింగ్ స్టార్‌లైన్ స్పేస్‌షిప్‌లో సాంకేతిక సమస్యల నేపథ్యంలో ఇద్దరూ తొమ్మిది నెలలు ఐఎస్ఎస్‌లోనే ఉండాల్సి వచ్చింది.

భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ సుదీర్ఘ నిరీక్షత తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భూమిపైకి తిరిగొచ్చారు. దాదాపు 9 నెలలపాటు అంతరిక్షంలో చిక్కుకుపోయిన ఆమె మార్చి 19 బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. ఆమెతోపాటు ఆస్ట్రోనాట్స్ బుచ్ విల్మోర్, నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గుర్బునోవ్ భూమిపైకి చేరుకున్నారు.

**ఒక మిషన్ ఖర్చు సగటు 400 మిలియన్ డాలర్లు.**

స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్‌లో ఏడుగురు వ్యోమగాములు ప్రయాణించే సామర్థ్యం ఉంది. ఒక్కో సీటు ధర 55 మిలియన్ డాలర్లు. అంటే భారతీయ కరెన్సీలో అక్షరాలా రూ.476కోట్లు. దీన్ని బట్టి ఇది ఎంత ఖరీదైంతో అర్ధం చేసుకోవచ్చు. నాసా 2014లో కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ కింద స్పేస్ ఎక్స్‌కు 2.6 బిలియన్ డాలర్లకు ఒప్పందం చేసుకుంది. ఒక మిషన్ ఖర్చు సగటు 400 మిలియన్ డాలర్లు. ప్రస్తుతం స్పేస్‌ఎక్స్ రాకెట్ సాంకేతికను మెరుగుపరచటంతో ఈ ఖర్చు భారీగా తగ్గింది. స్పేస్‌ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్‌ని నిర్మించినప్పటి నుంచి ఇప్పటికీ 46 సార్లు ప్రయోగించారు. డ్రాగన్ క్రూ క్యాప్సూల్ ఐఎస్ఎస్‌కు 42 సార్లు ప్రయాణించింది. క్రూలో ఏడు ఆస్ట్రోనాట్స్ సీట్లు ఉంటాయి. ప్రపంచంలోనే ఇది తొలి ప్రైవేటు స్పేస్ ఫ్లైట్. వ్యోమగాములతో పాటు సరుకును ఐఎస్ఎస్‌కు తీసుకెళ్తుంది. సాధారణంగా ఇద్దరు నుంచి నలుగురు వ్యోమగాములు ప్రయాణిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో ఏడుగురు ప్రయాణించొచ్చు.

**2024 జూన్ 5న ఐఎస్ఎస్‌కు....**



2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక స్టార్‌లైనర్‌లో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం అదే నెల 14న వారిద్దరు భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే స్టార్‌షిప్‌లో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో వ్యోమగాములు లేకుండానే స్టార్‌లైనర్ భూమిని చేరుకుంది. దీంతో వీరిద్దరూ దాదాపు 9 నెలలు అంతరిక్ష కేంద్రంలోనే గడపాల్సి వచ్చింది.

**క్రూ-9 డ్రాగన్ ఫ్రీడమ్ క్యాప్సూల్**

భారత కాలమానం ప్రకారం మార్చి 18 ఉదయం 10.35 గంటలకు ఐఎస్ఎస్ నుంచి బయల్దేరిన నాసా, స్పేస్ ఎక్స్‌కు చెందిన క్రూ-9 డ్రాగన్ ఫ్రీడమ్ క్యాప్సూల్ 17 గంటలపాటు ప్రయాణించి మార్చి 19 తెల్లవారుజామున 3.27 గంటలకు ఫ్లోరిడా తీరానికి చేరువలో సముద్ర జలాల్లో దిగింది.

- గంటకు 17 వేల మైళ్ల వేగంతో భూమివైపుగా ప్రయాణించిన ఈ డ్రాగన్ క్యాప్సుల్ క్రమంగా తన వేగాన్ని తగ్గించుకుంటూ వచ్చింది. ఈ క్రమంలో దాని వేగం గంటకు 116 మైళ్లకు చేరుకున్నాక పారాచూట్లు తెరచుకున్నాయి. 4పారాచూట్ల సాయంతో వేగాన్ని మరింత తగ్గించుకొని క్యాప్సుల్ సురక్షితంగా సముద్ర జలాల్లో దిగింది. ఆ తర్వాత నాసా సిబ్బంది అక్కడికి చేరుకొని చిన్న బోట్ల సహాయంతో దానిని ఓ నౌకపైకి తీసుకొొచ్చి ఒడ్డుకు చేర్చారు.
- అనంతరం వ్యోమగాములను హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలించారు. అక్కడ వారికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఇన్నాళ్లు ఐఎస్ఎస్‌లో జీరో గ్రావిటీలో గడిపిన ఈ వ్యోమగాములు ఇప్పుడు ఇక్కడ భూగురుత్వాకర్షణ శక్తికి తిరిగి సర్దుబాటు అయ్యేలా నిపుణులు వారికి తోడ్పాటు అందించనున్నారు. కేవలం 8 రోజుల యాత్ర కోసం 2024 జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత, విల్మోర్.. ఏకంగా 286 రోజులు అక్కడే గడపాల్సి వచ్చింది.

**యాత్ర సాగిందిలా..**

- భారత కాలమానం ప్రకారం మార్చి 18 మంగళవారం ఉదయం 8.15 గంటలకు క్రూ డ్రాగన్ వ్యోమనౌక తలుపు మూసివేత ప్రక్రియ జరిగింది.
- ఉదయం 10.15 గంటలకు అది ఐఎస్ఎస్‌తో విడిపోవడం (అన్‌డాకింగ్) ప్రారంభమైంది. 10.35 గంటలకు పూర్తిగా విడిపోయింది. అనంతరం భూమి దిశగా 17 గంటల ప్రయాణాన్ని మొదలుపెట్టింది. దీనికోసం పలుమార్లు రాకెట్ ప్రజ్వలన విన్యాసాలు చేపట్టింది.
- భూమిపై ల్యాండింగ్ ప్రదేశం దిశగా క్రూ డ్రాగన్ ముందుభాగంలోని నాలుగు డ్రాకో ఇంజిన్ల ప్రజ్వలన మొదలైంది. ఏడున్నర నిమిషాలపాటు ఈ ప్రక్రియ సాగింది. తర్వాత భూవాతావరణంలో కి రీ ఎంట్రీ కోసం కోన్ భాగాన్ని వ్యోమనౌక మూసివేసింది. రీ ఎంట్రీ సమయంలో తలెత్తే తీవ్రస్థాయి వేడి నుంచి వ్యోమగాములను సురక్షితంగా ఉంటే వ్యవస్థ ఆన్ అయింది.
- మార్చి 19 బుధవారం తెల్లవారుజామున 2.51 గంటలకు కక్ష్య నుంచి విడిపోయే ప్రక్రియ పూర్తవడంతో స్పేస్ క్రాఫ్ట్ కిందికి దిగడం ప్రారంభమైంది. 3.10 గంటలకు భూ వాతావరణంలోకి ప్రవేశించింది. అయితే అత్యంత వేగంగా ప్రయాణిస్తుండటంతో స్పేస్ ఎక్స్ గ్రౌండ్ స్టేషన్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో (రేడియో సైలెన్స్) కొద్దిసేపు ఉత్కంఠ ఏర్పడింది.
- 3.21 గంటలకు మళ్లీ సిగ్నల్ కలవడంతో, రేడియో సైలెన్స్‌ను ఛేదిస్తూ కమాండర్ నిక్ హేగ్ మాట్లాడటంతో కమాండ్ సెంటర్‌లో అందరిలో ఆనందం వెల్లివిరిసింది.
- సాగర జలాలకు 18 వేల అడుగుల ఎత్తులో ఉండగా వ్యోమనౌకలోని రెండు డ్రోగ్‌చూట్లు తెరచుకున్నాయి. దీంతో క్రూడ్రాగన్ వేగం క్రమంగా తగ్గుతూవచ్చింది. వ్యోమనౌక వేగం గంటకు 190 కి.మీ.కు చేరుకోగానే సాగర జలాలకు 6,500 అడుగుల ఎత్తులో రెండు ప్రధాన పారాచూట్లు విచ్చుకున్నాయి.
- 3.28 గంటలకు క్రూ డ్రాగన్ ఫ్లోరిడాలోని తలహాసీ తీరంలో సురక్షితంగా సముద్ర జలాల్లో దిగింది. నిమిషాల వ్యవధిలోనే స్పీడ్ బోట్లలో అక్కడికి చేరుకున్న రికవరీ బృందం.. పరిస్థితులన్నీ సాధారణ స్థితిలోనే ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత వ్యోమనౌకను మేగన్ నౌకపైకి చేర్చారు. ఆ తర్వాత లోపల ఉన్న నలుగురు వ్యోమగాములను స్పేస్ ఎక్స్ సిబ్బంది జాగ్రత్తగా బయటకు తీసుకొచ్చారు. తొలుత కమాండర్ నిక్ హేగ్, ఆ తర్వాత అలెగ్జాండర్, సునీతా విలియమ్స్, విల్మోర్ వ్యోమనౌక నుంచి బయటకు వచ్చారు. క్రూ డ్రాగన్ నుంచి బయటకు రాగానే సునీతా విలియమ్స్ ఆనందంతో చేతులు ఊపుతూ అభివాదం చేశారు.
- సునీతా విలియమ్స్, విల్మార్‌లు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో 19 మార్చి 2025న తెల్లవారుఝూమున 3.27 గంటలకు క్రొడాగన్ 'ఫ్రీడం' సురక్షితంగా సాగర జలాలపై దించడంతో ప్రపంచవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

సునీతా విలియమ్స్, క్రూ9 వ్యోమగాములు అపరిమిత ధైర్యం, స్ఫూర్తి కనపంచటంతో పాటు వారి పట్టుదలతో అందరిమనసులు గెలుచుకున్నారు. క్లిష్టమైన, అనిశ్చిత పరిస్థితుల్లో అచంచలమైన సంకల్పంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. మరెంతోమందిలో స్ఫూర్తి నింపారు.

అంతరిక్ష పరిశోధన అంటే మానవ సామర్థ్యాన్ని పెంచడం, కలలు కనడానికి ధైర్యం చేయడం, ఆ కలలను వాస్తవంగా మార్చే దృఢ సంకల్పాన్ని కలిగి ఉండటం. ఒక మార్గదర్శకురాలు, ఐకాన్ అయిన సునీతా విలియమ్స్ తన కెరీర్ అంతటా ఈ స్ఫూర్తిని ప్రదర్శించారు. మీరు విజయవంతంగా భూమికి తిరిగి రావడాన్ని గర్వంగా భావిస్తున్నాం. వ్యోమగాముల సురక్షితమైన రాక కోసం అవిశ్రాంతంగా పని చేసిన వారందరినీ చూసి మేము గర్విస్తున్నాము'



– నరేంద్రమోదీ
ప్రధానమంత్రి

- సునీతా విలియమ్స్, విల్మార్‌లు 285 రోజులు అంతరిక్షంలో ఉండి భూమి చుట్టూ 4576 సార్లు పరిభ్రమించారు. అంటే సుమారు 19.50 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించారు.
- వ్యోమనౌక భూ వాతావరణంలో ప్రవేశించినపుడు 1650 డిగ్రీల పైగా ఉష్ణోగ్రత వస్తుంది. అందువల్ల ఈ వేడిని తట్టుకునేలా వ్యోమనౌకను రూపొందించారు.
- వ్యోమనౌకను ఫ్లోరిడాలోని తలహాసీ తీరంలో సముద్ర జలాల్లో దింపారు.
- సునీతా విలియమ్స్ 3సార్లు అంతరిక్షయానం చేసారు. ఒకసారి ఐఎస్ఎస్ కమాండర్‌గా వ్యవహరించారు.
- సునీతా విలియమ్స్ మొత్తం 62 గంటల 6 నిమిషాలు స్పేస్ వాక్ చేసారు. మూడు అంత రిక్ష యాత్రలలో కలిపి సునీతా విలియమ్స్ 583 రోజులు అంతరిక్షంలో ఉన్నారు.
- వ్యోమనౌకలో సునీతతో పాటు బచ్ విల్మోర్, నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బనోవ్‌లు భూమికి తిరిగివచ్చారు.
- ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కమాండర్‌గా సునీత నుండి రష్యాకు చెందిన అలెక్సీఐచినిన్ బాధ్యతలు స్వీకరించారు.
- అంతరిక్షంలో అత్యధిక రోజులు గడిపిన వ్యక్తులలో రష్యా వ్యోమగామి వలేరి పాల్యకోవ్ 'మిర్'అంతరిక్ష కేంద్రంలో 437 రోజులతో ప్రథమస్థానంలో ఉన్నారు. ఈయన 8 జనవరి 1994 నుండి 22 మార్చి 1995 వరకు అంతరిక్షంలో ఉన్నారు.

**అంతరిక్షంలో అత్యధిక రోజులు గడిపిన వ్యక్తులు**

| Rank | Astronauts | Space Agency | Duration |
|---|---|---|---|
| 1. | Valeri Polyakov | Roscosmos | 437 days |
| 2. | Sergei Avdeyev | Roscosmos | 379 days |
| 3. | Frank Rubio | NASA | 371 days |
| 4. | Vladimir Titov and Musa Manarov | Roscosmos | 365 days |
| 5. | Mark Vande Hei | NASA | 355 days |
| 6. | Scott Kelly and Mikhail Kornienko | NASA/ Roscosmos | 340 days |
| 7. | Christina Koch | NASA | 328 days |
| 8. | Peggy Whitson | NASA | 289 days |
| 9. | Sunita Williams and Barry “Butch” Wilmore | NASA | 286 days |
| 10. | Andrew Morgan | NASA | 272 days |

# Previovs Paper

# APPSC Group-2 Mains జనరల్ స్టడీస్ పేపర్-1

(గత సంచిక తరువాయి.....)

**29.శ్రీకాకుళంలో తూర్పు కనుమలను ఏ పేరుతో పిలుస్తారు?**

1. పాపి కొండలు 2. పాల కొండలు
3. నల్లమల కొండలు 4. మహేంద్ర గిరులు

**30.క్రింది అంశాలను కాలక్రమానుగుణంగా అమర్చండి**

ఎ. విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు
బి. ధార్ కమిషన్
సి. స్వామీ సీతారామ్ నిరాహార దీక్ష
డి. రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం ఏర్పాటు
కోడ్‌లు :
1. ఎ,బి,సి,డి 2. బి,ఎ,సి,డి
3. సి,ఎ,బి,డి 4. డి,సి,ఎ,బి

**31.ధ్రువీకరణ (ఎ) - 1611 ఎ.డి.లో కెప్టెన్ హాకిన్స్ దళాధిపత్యంలో గ్లోబ్ అనే ఆంగ్ల నౌక మచిలీపట్నం రేవును చేరుకుంది.**

కారణం (ఆర్) - మచిలీపట్నంలో వర్తక స్థావరాన్ని నెలకొల్పడానికి ఇంగ్లీష్ తూర్పు ఇండియా కంపెనీకి కులీ కుతుబ్ షా అనుమతి ఇచ్చాడు.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరిస్తుంది.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ)ను వివరించదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**32.ఈ క్రింది కవులలో ఎవరిని 'అభినవ నన్నయ్య' అని అంటారు?**

1. విశ్వనాథ సత్యనారాయణ
2. రాయప్రోలు సుబ్బారావు 3. బోయి భీమన్న
4. శ్రీరంగం శ్రీనివాసరావు

**33.మిలీనియం కవిగా పిలువబడిన కవి ఎవరు?**

1. రాయప్రోలు సుబ్బారావు
2. శ్రీ శ్రీ 3. గుర్రం జాషువా
4. దేవులపల్లి వేంకట కృష్ణశాస్త్రి

**34.క్రింది ప్రకటనలలో సరికానిది ఏది?**

1. సెప్టెంబరు 28 గుర్రం జాషువా జయంతి
2. గబ్బిలం అనే రచనకు గాను జాషువాకు 1964లో సాహిత్య అకాడమీ అవార్డును ప్రదానం చేసారు.
3. జాషువా 1964లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యత్వం పొందారు.
4. భారత ప్రభుత్వం జాషువాను పద్మభూషణ్‌తో సత్కరించింది.

**35.పెదగంజాం, చినగంజాం ప్రాంతాలు ఏ ఉత్పత్తికి ప్రసిద్ధి పొందాయి?**

1. వస్త్రాలు 2. నీలిమందు
3. చక్కెర 4. ఉప్పు

**36.జాబితా-1 మరియు జాబితా-2లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 (ఆంధ్ర మహాసభ) | జాబితా-2 (అధ్యక్షులు) |
|---|---|
| ఎ. ప్రథమ ఆంధ్ర మహాసభ | 1. మాచర్ల రామచంద్రరావు |
| బి. ద్వితీయ ఆంధ్ర మహాసభ | 2. న్యాపతి సుబ్బారావు |
| సి. తృతీయ ఆంధ్ర మహాసభ | 3. బయ్యా నరసింహేశ్వర శర్మ |
| డి. నాల్గవ ఆంధ్ర మహాసభ | 4. రాజ రామ రాయనింగార్ |

కోడ్‌లు :
1. ఎ-3,బి-2,సి-4,డి-1
2. ఎ-2,బి-4,సి-3,డి-1
3. ఎ-2,బి-3,సి-1,డి-4
4. ఎ-2,బి-1,సి-3,డి-4

**37.క్రింది సంఘటనలను కాలక్రమానుసారంగా అమర్చండి**

ఎ. మద్రాసులో రైతువారీ విధానం అమలు.
బి. ఈస్ట్ ఇండియా కంపెనీ గుంటూరు ఆక్రమణ
సి. పద్మనాభం యుద్ధం
డి. ఆంధ్రలో జమీందారీ విధానం రద్దు.

**38.మంచికల్లు మరియు మైదవోలు శాసనాలు ఎవరికీ సంబంధించినవి?**

1. పల్లవులు 2. చోళులు
3. చాళుక్యులు 4. విజయనగర సామ్రాజ్యం

**39.జాబితా-1 మరియు జాబితా-2 లను జతపరచి క్రింది ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 (గ్రంథాలయాలు) | జాబితా-2 (స్థాపన) |
|---|---|
| ఎ. విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి | 1. కొవ్వూరు, 1916 |
| బి. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం | 2. హైదరాబాద్, 1906 |
| సి. ఆంధ్ర కౌన్సిల్ ఆఫ్ రీసర్చ్ | 3. హైదరాబాద్, 1901 |
| డి. ఆంధ్ర సరస్వతి పరిషత్ | 4. హైదరాబాద్, 1922 |



కోడ్‌లు :
1. ఎ-2,బి-3,సి-4,డి-1
2. ఎ-3,బి-4,సి-2,డి-1
3. ఎ-2,బి-3,సి-1,డి-4
4. ఎ-2,బి-1,సి-3,డి-4

**40.గ్రంథాలయ ఉద్యమం గురించి క్రింది ప్రకటనలలో సరైనవి ఏవి?**

1. 1915లో ఆంధ్ర దేశ గ్రంథాలయ అసోసియేషన్ గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను తెలుగులో ప్రారంభించారు.
2. కాశీనాథుని నాగేశ్వరరావు ఆంధ్ర పత్రికను 1908లో ప్రారంభించారు.
3. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంను 1916లో కొవ్వూరులో స్థాపించారు.
4. 1918లో అయ్యదేవర కాళేశ్వరరావు పశ్చిమ గోదావరిలో బోట్ లైబ్రరీ సర్వీస్‌లను ప్రారంభించారు.

1. 1,2,4 మాత్రమే 2. 1,3,4 మాత్రమే
3. 2,3,4 మాత్రమే 4. పైవన్నీ

**41. క్రింది ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?**

ఎ. కమ్యూనిస్టు పార్టీ నాయకులు విశాలాంధ్ర ఉద్యమం కోసం పనిచేసారు మరియు విశాలాంధ్ర వాదాన్ని ఆంధ్రరాష్ట్ర అవతరణకు ముందే విస్తరింపజేసారు.
బి. తెలంగాణ రాజకీయాలలో కమ్యూనిస్టులు బలమైన పాత్ర పోషించారు.
సి. కమ్యూనిస్టులు సమగ్ర భాషా రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించారు.
1. బి మరియు సి 2. ఎ మరియు సి
3. ఎ మాత్రమే 4. సి మాత్రమే

**42.ప్రత్యేక రాష్ట్రం కోసం మద్రాసు ప్రభుత్వం ఏర్పర్చిన విభజన కమిటీ ఛైర్మన్ ఎవరు?**

1. టి.టి. కృష్ణమాచారి 2. కుమారస్వామి రాజా
3. టంగుటూరి ప్రకాశం 4. నీలం సంజీవరెడ్డి

**43.క్రింది ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులను కాలక్రమానుసారంగా అమర్చి క్రింది ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని గుర్తించండి.**

ఎ. టంగుటూరి అంజయ్య
బి. దామోదరం సంజీవయ్య
సి. పి.వి. నరసింహారావు
డి. కాసు బ్రహ్మానందరెడ్డి
1. ఎ,డి,సి,బి 2. బి,డి,సి,ఎ
3. ఎ,బి,సి,డి 4. డి,సి,బి,ఎ

**44.పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల మధ్య కేబినెట్ మంత్రుల నియామకం ఏ నిష్పత్తిలో జరగాలని నిర్ణయించారు?**

1. 50:50 2. 40:60
3. 60:40 4. 70:30

**45.'రామాయణ కల్పవృక్షం అనే రచనకు తెలుగులో జ్ఞానపీఠ అవార్డును పొందిన మొట్టమొదటి తెలుగు రచయిత ఎవరు?**

1. సి.నారాయణరెడ్డి
2. ముప్పాల రంగనాయకమ్మ
3. విశ్వనాథ సత్యనారాయణ
4. రాయప్రోలు సుబ్బారావు

**46.ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించబడ్డ సంవత్సరం ఏది?**

1. 1600 2. 1650
3. 1700 4. 1750

**47.క్రింది వాటిలో ఏ పార్టీ 1953 లో తిరుపతిని ఆంధ్ర రాజధానిగా చేయమని కోరింది?**

1. యునైటెడ్ డెమోక్రాటిక్ పార్టీ
2. ప్రజా సోషలిస్ట్ పార్టీ
3. క్రిషికార్ లోక్ పార్టీ
4. కిసాన్ మజ్దూర్ పార్టీ

**48.జాబితా -1 మరియు జాబితా-2 లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| జాబితా-1 (ఉప్పు, సత్యాగ్రహ నాయకులు) | జాబితా-2 (ఉప్పు చట్ట ఉల్లంఘన ప్రదేశం) |
|---|---|
| ఎ. బులుసు సాంబమూర్తి | 1. కాకినాడ |
| బి. దండు నారాయణ రాజు | 2. మట్టపాలెం |
| సి. కాశీ విశ్వనాథం | 3. వాడరేవు |
| డి. పట్టాభి సీతారామయ్య | 4. మచిలీపట్నం |

కోడ్‌లు :
1. ఎ-1,బి-2,సి-3,డి-4
2. ఎ-2,బి-4,సి-3,డి-1
3. ఎ-3,బి-2,సి-1,డి-4
4. ఎ-2,బి-1,సి-3,డి-4

**49. ఆంధ్రలో ఫ్రెంచ్ వారి స్థావరం ఎక్కడ?**

1. రాజమండ్రి 2. హంసల దీవి
3. యానాం 4. ఒంగోలు

**50.ప్రారంభ శాతవాహన రాజుల శాసనాలు కనుగొనబడ్డ ప్రాంతం?**

1. మహారాష్ట్ర 2. ఆంధ్ర
3. కర్ణాటక 4. తెలంగాణ

**51.జస్టిస్ పార్టీ ప్రభుత్వం ఏ విశ్వవిద్యాలయ స్థాపనకు సహాయపడింది?**

1. తెలుగు విశ్వవిద్యాలయం
2. ఆంధ్ర విశ్వవిద్యాలయం
3. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం
4. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం

**52.దేశమంటే మట్టి కాదోయ్ అనే గేయం ఏ పుస్తకంలో రాయబడింది?**

1. కన్యక 2. మనిషి
3. పుత్తడిబొమ్మ పూర్ణమ్మ 4. ముత్యాల సరాలు

53.గ్రూప్-ఎ మరియు గ్రూప్-బిలను జతపరచడం ద్వారా ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| గ్రూప్-ఎ | గ్రూప్-బి |
|---|---|
| ఎ.జైనిజం | 1. ప్రకృతి ఆరాధన |
| బి. బుద్ధిజం | 2. అష్టాంగ మార్గము |
| సి. శైవిజం | 3. త్రిరత్న |
| డి. యానిమిజం | 4. లింగ |

1. ఎ-1, బి-3, సి-2, డి-4
2. ఎ-2, బి-1, సి-3, డి-4
3. ఎ-3, బి-2, సి-4, డి-1
4. ఎ-4, బి-2, సి-1, డి-3

**54.గ్రూప్-ఎ మరియు గ్రూప్-బిలను జతపరచడం ద్వారా ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| గ్రూప్-ఎ | గ్రూప్-బి |
|---|---|
| ఎ. దుగ్గిరాల గోపాల కృష్ణయ్య | 1. పెదనందిపాడు ఆందోళన (ఆజిటేషన్) |
| బి. పర్వతనేని వీరయ్య చౌదరి | 2. నా జీవిత కథ |
| సి. అయ్యదేవర కాళేశ్వరరావు | 3. రామదండు |
| డి. త్రిపురనేని రామస్వామి చౌదరి | 4. కవిరాజు |

1. ఎ-4,బి-2,సి-1,డి-3
2. ఎ-3,బి-1,సి-2,డి-4
3. ఎ-1,బి-2,సి-3,డి-4
4. ఎ-2,బి-3,సి-1,డి-4

**55.గ్రూప్-ఎ మరియు గ్రూప్-బిలను జతపరచడం ద్వారా ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.**

| గ్రూప్-ఎ (గ్రంథం) | గ్రూప్-బి (రచయిత) |
|---|---|
| ఎ. జపనీయము | 1. గురజాడ అప్పారావు |
| బి. మహాప్రస్థానం | 2. శ్రీ శ్రీ |
| సి. కన్యాశుల్కం | 3. పుచ్చలపల్లి సుందరయ్య |
| డి. వేయిపడగలు | 4. విశ్వనాథ సత్యనారాయణ |
| | 5. శ్రీరాం వీరబ్రహ్మం |

కోడ్‌లు :
1. ఎ-5,బి-2,సి-1,డి-3
2. ఎ-1,బి-4,సి-3,డి-5
3. ఎ-4,బి-1,సి-2,డి-5
4. ఎ-5,బి-2,సి-1,డి-4

**56.ఖారవేల రాజు పోషించిన మతం ఏది?**

1. జైనం 2. బౌద్ధం
3. శైవం 4. వైష్ణవం

**57.ఉండవల్లి గుహలు ఎవరికి సంబంధించినవి?**

1. విష్ణుకుండినులు 2. కాకతీయులు
3. రాష్ట్రకూటులు 4. రెడ్డి రాజులు

**58. నీలి నీటి విధానం ఎవరికి సంబంధించినది?**

1. పోర్చుగీసు 2. ఫ్రెంచ్
3. డచ్ 4. ఇంగ్లీష్

**59.రాయలసీమ మొదటి ప్రధాన కలెక్టర్ ఎవరు?**

1. సర్ థామస్ మన్రో 2. సర్ సి.పి. బ్రౌన్
3. సర్ ఆర్థర్ కాటన్ 4. రెవ్. నోబెల్

**60.మొదటి తెలుగు నుండి ఆంగ్ల నిఘంటువు కూర్చును ఎవరు చేసారు?**

1. సి.పి. బ్రౌన్ 2. సర్ థామస్ మన్రో
3. సి.పి. విల్సన్ 4. లార్డ్ వెల్లస్లీ

**61.మొదటి తెలుగు వార్తాపత్రిక పేరు ఏమి?**

1. సత్యదూత 2. నీలగిరి
3. భారతి 4. కృష్ణాపత్రిక

**62.ఆంగ్లేయుల మొదటి కర్మాగారం కోస్తాంధ్రలో ఎక్కడ స్థాపించారు?**

1. కాకినాడ 2. మచిలీపట్నం
3. విశాఖపట్నం 4. భీముని పట్నం

**63.పద్మనాభ యుద్ధం ఎవరి మధ్యన జరిగింది?**

1. ఆంగ్లేయ మరియు ఫ్రెంచ్
2. ఫ్రెంచ్ మరియు బొబ్బిలి రాజులు
3. ఆంగ్లేయ మరియు విజయనగర జమిందార్లు
4. ఆంగ్లేయ మరియు పోర్చుగీసు

**జవాబులు :**

29)4, 30)2, 31)4, 32)2, 33)3, 34)2, 35)4, 36)1, 37)2, 38)1, 39)1, 40)1, 41)4, 42)2, 43)2, 44)3, 45)3, 46)1, 47)3, 48)1, 49)3, 50)1, 51)2, 52)4, 53)3, 54)2, 55)4, 56)1, 57)1, 58)1, 59)1, 60)1, 61)4, 62)2, 63)3

# DSC/TET తెలుగు సాహిత్యం

## సాహిత్య విమర్శ

**(గత సంచిక తరువాయి.....)**

**కవి, కావ్యం నిర్వచనాలు , కావ్య హేతువులు:**

(SA/TGT యూనిట్ 3 & PGT యూనిట్ 8)

**కావ్య హేతువులు ః**

- ప్రకృతిలో గాని ప్రపంచంలో గాని కారణం లేకుండా ఏ కార్యం జరగదు. ప్రతీదీ హేతుబద్ధంగానే జరుగుతుంది. కవిత్వం పుట్టుక కూడా అంతే. భారతీయ అలంకారికులు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసం అనే మూడింటిని కావ్య హేతువులుగా పేర్కొన్నారు.

1) **ప్రతిభ ః** మమ్మటుడు, రాజశేఖరుడు ప్రతిభను 'శక్తి' అన్నారు. అభినవ గుప్తుడు ప్రతిభ అన్నాడు. భట్టతౌతుడు నవనవోన్మేషశాలిని అయిన ప్రజ్ఞయే ప్రతిభ అని చెప్పాడు. ఈ ప్రజ్ఞ లేకపోతే ఒక వ్యక్తి గొప్ప కావ్యాన్ని రచించలేడు. శక్తి, ప్రజ్ఞ, ప్రతిభ అన్నవి పర్యాయపదాలు. జగన్నాథ పండితరాయలు ఈ ప్రతిభకు రెండు కారణాలను నిరూపించాడు.

 1) వ్యుత్పత్తి అభ్యాసాల వల్ల ఏర్పడిన ప్రతిభ.

 2) దేవతానుగ్రహం వలన ఏర్పడిన ప్రతిభ అని వాటిని వింగడించాడు.

 'రచయిత చైతన్యం కేవలం భౌతిక జగత్తును ప్రతిఫలించదు. దానిని సృష్టించదు' అంటాడు లెనిన్. ఇందుకు ప్రతిభ ప్రధాన కారణం.

2) **వ్యుత్పత్తిః** కవి స్థల కాలబద్ధమైన జీవితాన్ని అనుభవించి, అధ్యయనం చేసి పొందే జ్ఞానం వ్యుత్పత్తి. కవి అధ్యయనం ద్వారా అనేక సామాజి కాంశాలను అర్థం చేసుకుంటాడు. శాస్త్రాలను తెలుసుకుంటాడు. సాహిత్యరహస్యాలను అవగతం చేసుకుంటాడు. భాషా పాటవం సంపాదిస్తాడు. ఇవన్నీ కలిసి వ్యుత్పత్తి అవుతాయి. కవికి ఇతర కళల పరిజ్ఞానం ఉండడం కూడా మంచిది. గుడ్ హార్ట్ రెండెల్ "Some general knowledge of all the Art is soil in which particular knowledge is any one of them should be painted if it is to flourish and bear fruit" అని సూచించాడు.


 రచనకు రక్తమాంసాలు చేకూర్చి ఒక రూపాన్ని సంతరింపజేయడానికి ప్రతిభతో పాటు వ్యుత్పత్తి కూడా అవసరం.

3) **అభ్యాసం ః** అభ్యాసం కూసు విద్య అని సామెత. 'అనగననగ రాగమతిశయిల్లుచునుండు' అన్నాడు వేమన. 'సాధనమున పనులు సమకూరు ధరలోన' అన్నది మరోసూక్తి. కావ్యరచనలో నిరంతర అభ్యాసం కవిని ఉత్తమ కావ్య నిర్మాణధ్యక్షుని చేస్తుంది. సాధారణ జీవితంలోనే సాధన జీవితానికి సానబెడుతుంది. కావ్య రచనా విషయంలోనూ అంతే.

- కావ్య సృష్టికి కవికి స్వతహాగా ప్రతిభ ఉంటే వ్యుత్పత్తి, అభ్యాసాలు దానిని మెరుగుపరచుకోవడానికి అవసరం అవుతాయి. కేవలం ప్రతిభ ఉండి మిగతా రెండు లేకపోయినా, వ్యుత్పత్తి, అభ్యాసాలుండి ప్రతిభ లేకున్నా కావ్యనిర్మాణం జరగదు.

**కావ్య ప్రయోజనాలు:**

- భారతీయ అలంకారికులు కావ్య ప్రయోజనాలను రెండు రకాలుగా వర్గీకరించారు. అవి...
 1) ఆనందం/ఆహ్లాదం
 2) ఉపదేశం/సందేశం
- అలంకారీకులు కావ్యానందాన్ని 'బ్రహ్మానందం'తో పోలుస్తారు.
- వేదాల్లో ఉపదేశం 'శబ్ద ప్రధానమై ప్రభుసమ్మితం'గా ఉంటుంది.
- కావ్యాల్లో ఉపదేశం 'ఉక్తిలాలిత్యమై కాంతా సమ్మితం'గా ఉంటుంది.
- వినోదం/ఆనందం/ఆహ్లాదం కావ్య ప్రయోజనం:
- భామహుడు–భామహాలంకారం: "ధర్మార్థ కామ మోక్షేషు..... కీర్తిం ప్రీతించ పాదు కావ్య నిషేవణమ్"
- అభినవగుప్తుడు: "చతుర్వర్గ వ్యుత్పత్తే రపిత ఆనంద ఏవ పార్యంతికం ఫలమ్"
- అభినవగుప్తుడు: "ప్రీతిరేవ ప్రధానమ్ కావ్యమ్"



- ఆనందవర్ధనుడు: "సహృదయ హృదయాహ్లోది శబ్దార్థ మయత్వమేవ కావ్యలక్షణం"
- ఆనందవర్ధనుడు: "సన్నదయ జనమనః"
- ముమ్మటుడు–కావ్యప్రకాశం: "కావ్యమ్ యశసేర్థకృతే... సద్యః పర నిర్విౖతి....."
- తిక్కన–భారత విరాటపర్వం: "భారతామృతం కర్ణ పుటంబుల... ఆంధ్రావళి మోదముం బోరయునట్లుగా"
- భరతుడు–నాట్యశాస్త్రం: "ధర్మము, కావ్యము, ఉత్సాహము, హితోపదేశం, మిశ్రమము"లు కావ్య ప్రయోజనాలు. ఇక్కడ మిశ్రమము అనగా 'ఆనందరూపకం'.
- ఉపదేశం/సందేశం కావ్య ప్రయోజనం:
- భరతుడు నాట్యశాస్త్రంలో: "పామరజన హితార్థం నాట్యశాస్త్రం","సదాచారోపాదేశం కావ్యప్రయోజనం"
- నన్నయ భారతావతారిక: "తెనుంగునన్ నన్నయభట్టు మహాభారత సంహితారచన బంధురుడయ్యే జగద్ధితంబుగన్"
- నన్నయ ఆంధ్రశాబ్దాచింతామణి: "విశ్వశ్రేయః కావ్యమ్"
- రామరాజభూషణుడు:"కాంతాసమ్మితమైన ఉపదేశం" కావ్యలక్షణం.
- జాన్ మిల్టన్: కావ్య ప్రయోజనం "ఉపదేశమే ప్రధానం"
- హేమచంద్రుని కావ్యానుశాసనం: "కావ్యమానంద దాయ యశసేకాంతా తుల్యతమోపదేశాయ చ" అనగా కావ్యానికి వినోదం మరియు ఉపదేశం రెండూ ప్రధానమే.

**కావ్య సంప్రదాయాలు:**

**1. రస సంప్రదాయం:**

- భరతుడు నాట్యశాస్త్రంలో రససంప్రదాయంను ప్రతిపాదించాడు (క్రీ.పూ. 5వ శతాబ్దం)
- మొట్టమొదటి అలంకార శాస్త్ర గ్రంథం – నాట్యశాస్త్రం.
- "రస్యతే ఇతి రస:" రససూత్రం గురించి మొట్టమొదట చెప్పిన అలంకారీకుడు
- భరతుడు నాట్యశాస్త్రంలో 4 అలంకారాలను పేర్కొన్నాడు. (ఉపమ, రూపక, దీపక, యమకాలంకారాలు)

**2. అలంకార సంప్రదాయం:**

- భామహుడు కావ్యాలంకారములో అలంకార సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (క్రీ.శ. 6వ శతాబ్దం)
- భామహుడు మొత్తం 38 అలంకారములను చెప్పాడు. (2 శబ్దాలంకారాలు, 36 అర్థాలంకారాలు)
- "వక్రోక్తియే సర్వాలంకార బీజం" – భామహుడు
- "ఉపమ సర్వాలంకార బీజం" – వామనుడు
- "అతిశయోక్తి సర్వాలంకార బీజం" – ముమ్మటుడు

**3. గుణ సంప్రదాయం:**

- దండి తన 'కావ్యదర్శనం' లో గుణసంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (క్రీ.శ. 6వ శతాబ్దం)
- దశవిధ గుణములను పేర్కొన్నాడు. (శ్లేష, ప్రసాదము, సమత, మాధుర్యము, సుకుమారత, అర్థ వ్యక్తి, ఉదారత, ఓజస్సు, కాంతి, సమాధి)

**4. రీతి సంప్రదాయం:**

- వామనుడు తన 'కావ్యాలంకార సూత్రవృత్తి' లో రీతి సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (క్రీ.శ. 8వ శతాబ్దం)
- "రీతిరాస్య కావ్యస్య" అని వామనుడు నిర్వచించాడు
- రీతి అనగా విశిష్టమైన పదరచన
- వామనుడు మూడు రీతులను పేర్కొన్నాడు (వైదర్భి, గౌడ, పాంచాలి రీతులు)
- వైదర్భి రీతి: దశగుణాలకు సమప్రాధాన్యం ఉంటుంది. సరళంగా, సుభార్థకంగా రచన ఉంటుంది.
- గౌడ రీతి: పరుషాక్షరములతో కూడిన రీతి. కఠినత్వంతో కూడిన రచన, ఓజో, కాంతి గుణములతో ఉంటుంది.
- పాంచాలి రీతి: వైదర్భీ – గౌడ రీతుల మేళవింపు. కొంత పరుషం మరికొంత సరళమ్ తో కూడిన రచన.

**5. ధ్వని సంప్రదాయం:**

- ఆనందవర్ధనుడు 'ధ్వన్యాలోకము' న ధ్వని సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు (క్రీ.శ. 9వ శతాబ్దం)
- ఆనందవర్ధనుడు 1326 ధ్వని భేదాలను పేర్కొన్నాడు.
- ఈ ధ్వన్యాలోకమునకు వ్యాఖ్యాన గ్రంథం – అభినవ గుప్తుని 'లోచనం.'
- "ధ్వనిః కావ్యజీవితమ్" అని చెప్పినవాడు – ఆనందవర్ధనుడు
- 'అర్థం' వ్యంగ్యప్రధానమైన కావ్యం 'ధ్వనికావ్యం'.
- 'వ్యంగ్యం' అప్రధానంగా ఉన్న కావ్యాన్ని 'గుణీభూత వ్యంగ్యకావ్యం' అంటారు. దీన్నే 'మధ్యమ కావ్యం' అంటారు.
- 'వ్యంగ్యం' స్పర్శ లేని కావ్యాన్ని 'చిత్రకావ్యం' అంటారు.
- ఆనందవర్ధనుడు తన 'ధ్వన్యాలోకము' న మూడు రకాల ధ్వనులను పేర్కొన్నాడు.

అవి: 1. వస్తు ధ్వని, 2. రస ధ్వని, 3. అలంకార ధ్వని

- రస ధ్వనికి ప్రాధాన్యమిచ్చిన అలంకారీకుడు – అభినవగుప్తుడు
- మహిమభట్టు ఈ ధ్వనివాదమును ఖండిచాడు.
- కావ్యానికి ఆత్మ ధ్వని అని పండితుల అభిప్రాయం.

**6. వక్రోక్తి సంప్రదాయం:**

- కుంతకుడు తన వక్రోక్తి జీవితంలో వక్రోక్తి సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు (క్రీ.శ.925–1025)
- 'అలంకారాలన్నీ వక్రోక్తులే' అని కుంతకుడు పేర్కొన్నాడు.
- "వక్రోక్తి కావ్యజీవితామ్" అన్నవారు –కుంతకుడు.
- కుంతకుడు 6 రకాల వక్రోక్తులను పేర్కొన్నాడు. (వర్ణ విన్యాసం, పదపూర్వార్థ, పద ఉత్తరార్థ, వాక్య, ప్రకరణ, ప్రబంధ వక్రతలు)

**7. ఔచిత్య సంప్రదాయం:**

- క్షేమేంద్రుడు తన ఔచిత్య విచార చర్చలో ఔచిత్య సంప్రదాయాన్ని ప్రతిపాదించాడు. (11వ శతాబ్దం)
- "ఔచిత్యం రససిద్ధస్య స్థిరం కావ్యస్య జీవితమ్" – క్షేమేంద్రుడు.

**8. అనుమితి సంప్రదాయం:**

- మహిమభట్టు తన 'వ్యక్తివివేకం' లో అనుమతి సంప్రదాయంను ప్రతిపాదించాడు.
- ఆనందవర్ధనుని ధ్వన్యాలోకమునకు ఖండన గ్రంథం – వ్యక్తివివేకం.
- మహిమభట్టు సిద్ధాంతం 'అనుమానం' పై ఆధారపడి ఉంటుంది.
- మహిమభట్టు ప్రకారం శబ్ధార్థాలు రెండూ కావ్య శరీరం.



**సుమన్ శేపాన,** (ఎం.ఏ, బి.ఎడ్),
**విషయ నిపుణులు**
**శ్రీకాకుళం జిల్లా.**

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ , టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్** (suryaapragna71@gmail.com)**కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

సూర్య www.suryaa.com





# తెలంగాణ బడ్జెట్ -2025-26

**2025-26 తెలంగాణ వార్షిక బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశపెట్టారు. రూ.3,04,965 కోట్లతో ఈ బడ్జెట్‌ను ప్రతిపాదించారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా దీనిలో పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశ పెట్టిన పూర్తి స్థాయి బడ్జెట్ ఇది.**

శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. రానున్న పదేళ్ళ కాలంలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేసి సామాజికన్యాయం, అభివృద్ధి సంక్షేమాలతో ప్రగతిపథంలో పయనింపజేయటమే ప్రభుత్వ లక్ష్యం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ 2050 నినాదంగా పేర్కొన్నారు.

బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు 24,439 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1674 కోట్లు, పౌరసరఫరాల శాఖకు రూ.5734 కోట్ల చొప్పున కేటాయించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇది మూడో బడ్జెట్. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి జోడుగుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమయ్యామని భట్టి విక్రమార్క అన్నారు.

**శాఖల వారీ- విభాగాల వారీగా కేటాయింపులు..**

- తెలంగాణ బడ్జెట్- రూ.3,04,965 కోట్లు
- రెవెన్యూ వ్యయం- రూ.2,26,982 కోట్లు
- మూలధన వ్యయం- రూ.36,504 కోట్లు
- వ్యవసాయ శాఖ- 24,439 కోట్లు
- పశుసంవర్ధక శాఖ- రూ.1674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ- రూ.5734 కోట్ల
- విద్యారంగం- రూ.23,108 కోట్లు
- కార్మిక శాఖ- రూ.900 కోట్లు
- పంచాయతీరాజ్- రూ.31,605 కోట్లు
- మహిళా శిశుసంక్షేమ శాఖ- రూ.2,862 కోట్లు
- ఎస్సీ సంక్షేమం- రూ.40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం- రూ.11,405 కోట్లు
- మైనారిటీ సంక్షేమం- రూ.3,591 కోట్లు
- ఐటీ శాఖ- రూ.7,704 కోట్లు
- వైద్య ఆరోగ్యశాఖ- రూ.12,393 కోట్లు
- విద్యుత్ శాఖ- రూ.21,221 కోట్లు
- హెచ్ సిటీ డెవలప్మెంట్- రూ.150 కోట్లు
- మున్సిపల్,అర్బన్ డెవలప్‌మెంట్-రూ.17,677కోట్లు

**తెలంగాణ బడ్జెట్ సమగ్ర స్వరూపం** (అంకెలు రూ.కోట్లలో)

| అంశం | 2023-24 వాస్తవ గణాంకాలు | 2024-25 సవరించిన అంచనా | 2025-26 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|
| 1. రెవెన్యూ రాబడులు | 1,69,293.36 | 2,02,107.69 | 2,29,720.62 |
| కేంద్ర పన్నుల్లో వాటా | 23,742.04 | 27,050.25 | 29,899.77 |
| పన్ను ఆదాయం | 1,11,798.13 | 1,29,406.75 | 1,45,419.58 |
| పన్నేతర ఆదాయం | 23,819.50 | 25,814.54 | 31,618.77 |
| గ్రాంట్లు | 9,933.68 | 19,836.15 | 22,782.50 |
| 2. మూలధన వసూళ్లు | 61,496.01 | 64,501.00 | 74,645.92 |
| బహిరంగ మార్కెట్ రుణాలు | 49,618.00 | 56,940.00 | 64,539.00 |
| కేంద్రం నుంచి రుణాలు | 1,948.34 | 2,500.00 | 4,000.00 |
| ఇతర రుణాలు | 910.22 | 1,000.00 | 1,000.00 |
| డిపాజిట్లు తదితరాలు | 8,984.18 | 4,000.00 | 4,000.00 |
| రుణాలు, అడ్వాన్సులు | 35.97 | 61.00 | 1,106.92 |
| (1+2) మొత్తం రాబడులు | 2,30,789.50 | 2,66,708.69 | 3,04,466.55 |
| రెవెన్యూ వ్యయం | 1,68,514.09 | 1,96,218.98 | 2,26,982.29 |
| అందులో వడ్డీల చెల్లింపు | 24,347.19 | 17,729.77 | 19,369.02 |
| మూలధన వ్యయం | 43,917.62 | 33,087.85 | 36,504.45 |
| రుణాలు, అడ్వాన్సుల చెల్లింపు | 6,860.77 | 19,626.32 | 21,350.55 |
| పాత బాకీల చెల్లింపు | 9,341.17 | 13,117.60 | 15,848.20 |
| కేంద్ర రుణాల చెల్లింపు | 324.70 | 397.66 | 440.85 |
| ఇతర రుణాల చెల్లింపు | 2,852.93 | 3,486.10 | 3,738.66 |
| మొత్తం వ్యయం | 2,31,825.37 | 2,66,034.51 | 3,04,965.00 |

- నీటి పారుదల శాఖ- రూ.23,373 కోట్లు
- రోడ్లు భవనాల శాఖ- రూ.5,907 కోట్లు
- పర్యాటకశాఖ- రూ.775 కోట్లు
- క్రీడా శాఖ- రూ.465 కోట్లు
- ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్మెంట్- రూ.1,023 కోట్లు
- దేవాదాయశాఖ- రూ.190 కోట్లు
- హెూంశాఖ- రూ.10,188 కోట్లు

విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూనే.. వ్యవసాయం, ఆరు గ్యారంటీలు, ట్రిపులార్, ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణతో పాటు మూసీ పునరుజ్జీవానికి అవసరమైన నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మిగిలిపోయిన పథకాలపై దృష్టి సారించారు.

**విద్యారంగం :**

బడ్జెట్‌లో విద్యారంగానికి 23,108 కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో విద్యకు 7.57% కేటాయించారు. విద్యా సౌకర్యాలు మరియు నాణ్యతను మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. విశ్వ విద్యాలయాలు అభివృద్ధికి 500 కోట్ల రూపాయలు కేటాయించారు.

ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలకు 11,600 కోట్లు కేటాయించారు. ఆ స్కూల్స్ లో ఐఐటీ జేఈఈ, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత వసతులు అందిస్తారు. గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచుతారు. విద్యార్థులకు ఉచితంగా సాయంత్రం స్నాక్స్ ఇస్తారు. ఏఐ సిటీగా 200 ఎకరాల్లో ప్రత్యేక టెక్ హబ్ ఏర్పాటు చేస్తారు. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుడతారు. సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ స్కీం అమలు ప్రారంభిస్తారు. పాఠశాలల్లో గ్రీన్ ఎనర్జీ కోసం సౌర విద్యుత్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు.

ఐతే విద్యారంగం అభివృద్ధికి ఈ నిధులు సరిపోవని దాదాపు 80% జీతభత్యాలకే సరిపోతుందని విశ్వవిద్యాలయాలకు కేటాయించిన నిధులు కూడా విడుదల చేయటం లేదని ఉపాధ్యాయ సంఘాలు విమర్శిస్తున్నాయి.

**వైద్య రంగం :**

వైద్య రంగానికి సర్కారు 12,393 కోట్లను బడ్జెట్ లో కేటాయించింది. గత సంవత్సరం కేటాయించిన 11,393 కోట్లతో పోలిస్తే ఇది 8.06% పెరిగింది, ఇది రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక సదుపాయాలు మరియు వైద్య సేవలను బలోపేతం చేయడానికి తోడ్పడుతుంది.

- ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు ప్రభుత్వం పెంచింది. కొత్తగా 1,835 వైద్య చికిత్సలను ఆరోగ్య శ్రీలో చేర్చారు. దీంతో 90 లక్షల పేద కుటుంబాలకు ఆరోగ్య శ్రీ ద్వారా లబ్ధి చేకూరనుంది. ఆరోగ్య శ్రీ ప్యాకేజీల ఖర్చును కూడా 20 శాతం పెంచారు. ఈ బడ్జెట్ లో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కోసం 1,143 కోట్లను కేటాయించారు.
- తెలంగాణ ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో ఇంధన శాఖకు 21,221 కోట్లు కేటాయించింది, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను మే 2025 నాటికి పూర్తి చేయాలని నిర్ణయించారు.
- తెలంగాణ బడ్జెట్‌లో రాష్ట్ర నీటిపారుదల రంగానికి 23,373 కోట్లు లభించాయి. పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను అత్యవసరం మరియు ప్రాముఖ్యత ఆధారంగా గ్రూపులుగా వర్గీకరించడం ద్వారా వాటిని పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది.

**మహిళా సంక్షేమం**

తెలంగాణ బడ్జెట్‌లో మహిళా సంక్షేమం పైదృష్టి సారించారు. 5,005 కోట్లు ప్రత్యేకంగా మహిళా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంక్షేమం, విద్య మరియు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడంపై ప్రత్యేక ప్రాధాన్యత చూపుతారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ అభయ హస్తం వంటి పథకాలకు నిధులు కేటాయించారు. గ్యాస్ సిలిండర్లకు పెరిగిన సబ్సిడీ కనుగుణంగా నిధులు కేటాయించారు.

**సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం...**

- రాష్ట్ర రుణాలు 7.52 లక్షల కోట్ల రూపాయలకు చేరుకోగా తలసరి అప్పు 2.12 లక్షల రూపాయలకు చేరుకోవటం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జిఎస్‌డిపి)లో 28% రుణభారం ఉంది.
- తెలంగాణ తలసరి: రూ.3.46 లక్షలు
- జిల్లా వారీగా తలసరి:
- రంగారెడ్డి - రూ.10.55 లక్షలు
- హైదరాబాద్ - రూ.5.54 లక్షలు
- సంగారెడ్డి - రూ.3.45 లక్షలు...
- తెలంగాణ జిఎస్‌డిపి - రూ.16.12 లక్షల కోట్లు
- జిల్లా వారీగా జిఎస్‌డిపి (స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి)
- రంగారెడ్డి - రూ.3.18 లక్షల కోట్లు
- హైదరాబాద్: రూ.2.58 లక్షల కోట్లు
- మేడ్చల్-మల్కాజ్‌గిరి - రూ.1.04 లక్షల కోట్లు.

## SSC, RRB, PSC Police, Bank Exams

## REASONING ANALOGY

ANALOGY

1. ACE : 135 :: DFG : ?
   a. 467 b. 681
   c. 642 d. 246
   Ans. : (a) 467
   Sol. : As per Letter & Number coding : A=1, C=3, E=5---> ACE=135.
   Like wise, D=4, F=6, and G=7---> DFG=467.
2. NOS : PQU :: KLP : ?
   a. LNS b. MNO c. MNR d. KDR
   Ans. : (c) MNR
   Sol. : N=14; O=15; S=19. ఇందులో N,O Letters ప్రక్కప్రక్కనే ఉన్నాయి. అయితే S=19 "O" Letter తరువాత 4 అక్షరాలు కలిపితే వస్తుంది. ఇలాగే P=16, Q=17, U=21. ఇక్కడ NOS క్రమంలో PQU కూడా ఒకే తేడాతో ఉన్నాయి. ఇదేవిధంగా K=11; L=12, P=16. ఇప్పుడు M=13, N=14, R=18. So, the Answer is MNR.
3. AND : DNA :: LEN : ?
   a. PEN b. ENL
   c. ELN d. NEL
   Ans. : AND : DNA ఇందులో AND కి రివర్స్‌లో DNA వస్తుంది. ఇదేవిధంగా LEN కు రివర్స్ లో NEL వస్తుంది.
4. ABC : ZYX :: CBA : ?
   a. XYZ b. BCA
   c. YZX d. ZXY
   Ans. : (a) XYZ.
   Explanation : CBA is the reverse of ABC. Similarly XYZ is the reverse of ZYX.
5. 4:18::6:?
   a. 32 b. 38 c. 16 d. 34
   Ans. : (b) 38
   Explanation : 4:18 ----> $4^2+2$ = 16+2=18
   6:? = $6^2+2=36+2=38$.
6. CUP : LIP :: BIRD : ?
   a. BAKE b. TAIL
   c. NEST d. BEAK.
   Ans. : (d) BEAK.
   Explanation : CUP is used to drink something with the help of LIPS. Similarly birds collects grass with the help of Beak to make her nest.
7. Peacock : India :: Bear : ?
   a. Australia b. America
   c. Russia d. England
   Ans. : (c) Russia.
   Explanation : As peacock is the national bird of India, Similarly Bear is the national animal of Russia.
8. BEGK : ADFJ :: PSVY : ?
   a. ORUX b. RDUX
   c. LQUT d. LDQT
   Ans. : (a) ORUX
   Explanation :
   B -1 ----> A
   E -1 ----> D
   G -1 ----> F
   K -1 ----> J
   in BEGK subtracting each letter -1 we get ADFJ. (Letter & Number Coding)
   Similarly, P -1 ----> O
   S -1 ----> R
   V -1 ----> U
   Y -1 ----> X
   in PSVY, subtracting -1 letter from each letter, we get ORUX
9. AZBY : CXDW :: EVFU : ?
   a. GSTH b. GHTS
   c. GTHS d. TGSH
   Ans. : (c) GTHS
   Explanation :
   AZBY : CXDW
   A +2 ----> C
   Z +2 ----> X
   B +2 ----> D
   Y -2 ----> W
   Each letter adding +2, we get CXDW.
   Similarly,
   E +2 ----> G
   V +2 ----> T
   F +2 ----> H
   U -2 ----> S
   Each letter adding +2, we get GTHS.

Dr. M.Reddi Ramu, Professor, Viswam Engineering College (Autonomous), Madanapalli



# AP/TG TET, DSC స్పెషల్

# బయాలజి




## పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

**1. ఆహార సేకరణ కొరకు 'కణముఖం' అను ప్రత్యేకమైన నిర్మాణాన్ని కలిగి ఉన్న జీవి?**
1. అమీబా 2. పేరమీషియం
3. ఈస్ట్ 4. కస్కుట

**2. నిష్కాంతి చర్యలో ఏర్పడే అంత్య పదార్థాలు?**
1. ATP, NADPH, $O_2$
2. ATP, గ్లూకోజ్
3. NADPH , గ్లూకోజ్
4. గ్లూకోజ్

**3. పత్రహరితం రక్తంలోని దేనిని పోలి ఉంటుంది?**
1. రక్తంలోని 'హీమ్'ను పోలి ఉంటుంది.
2. రక్తంలోని గ్లోబిన్‌ను పోలి ఉంటుంది.
3. రక్తంలోని హిమోగ్లోబిన్‌ను పోలి ఉంటుంది
4. రక్తంలోని గ్లోబులిన్‌ను పోలి ఉంటుంది.

**4. కాంతిచర్యలో పాల్గొనే కారకాలు?**
1. సూర్యరశ్మి, నీరు
2. సూర్యరశ్మి, పత్రహరితం, కార్బన్‌డైఆక్సైడ్
3. సూర్యరశ్మి, పత్రహరితం, నీరు
4. సూర్యరశ్మి, నీరు, పత్రహరితం, కార్బన్‌డైఆక్సైడ్

**5. వాన్‌నీల్ సూచించిన 'కిరణజన్యసంయోగక్రియ' సమీకరణం?**
1. $6CO_2+12H_2OC_6H_{12}O_6 + 6O_2 + 6\ H_2O$
2. $CO_2 + 2H_2O\ CH_2O + H_2O + O_2$
3. $CO_2 + H_2O\ CH_2O + H_2O + O$
4. $2CO_2 + 2H_2O + CH_2O + H_2 + O_2$

**6. సరైన వాటితో జతపరచుము**

| శాస్త్రవేత్తలు | కనుగొన్న విషయాలు |
|---|---|
| 1. ఇంజన్ హౌజ్ | ఎ. క్లోరోఫిల్ కణంలోపలి ప్రత్యేక కణాంగాల్లో ఉంటుంది. |
| 2. వాన్ హెల్మెట్ | బి. ఆకుల నుండి ఆకుపచ్చని భాగాలలో కిరణజన్య సంయోగక్రియ జరుగుతుంది. |
| 3. పెల్లిటియర్, కావన్షో | సి. మొక్కలలో ఆకుపచ్చని భావలలో మాత్రమే కిరణజన్య సంయోగక్రియ జరుగుతుంది. |
| 4. ఎంగల్ మెన్ | డి. మొక్కలు తమ ఆహారాన్ని నేల నుండి మాత్రమే కాకుండా ఇంకా ఏవో కారకాల నుండి గ్రహిస్తాయి. |
| 5. జూలియస్ వాన్ శాక్ | ఇ. గరిష్ట కిరణజన్య సంయోగక్రియ స్థానాన్ని కనుగొన్నాడు. |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఇ, 5-ఎ
2. 1-డి, 2-ఎ, 3-సి, 4-ఇ, 5-ఇ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఇ, 5-ఎ
4. 1-సి, 2-డి, 3-ఇ, 4-బి, 5-ఎ

**7. కాంతిశోషణ సముదాయాలు ఉండు చోటు?**
1. స్ట్రోమా 2. గ్రాన
3. పత్రహరితం 4. రక్షక కణాలు


**8. మిథైల్‌టెడ్ స్పిరిట్ మొక్క ఉపయోగం?**
1. ఆకులలో పిండిపదార్థం తొలగించుటకు
2. ఆకులలో పత్రహరితం తొలగించుటకు
3. ఆకులలో పత్రహరితం ఉనికిని గుర్తించుటకు
4. ఆకులలో పిండిపదార్థం ఉనికిని గుర్తించుటకు

**9. మొలకెత్తిన గింజలు, పొద్దుతిరుగుడు నూనెలలో ఉండే విటమిన్?**
1. రెటినాల్ 2. కాల్సిఫెరాల్
3. టోకోఫెరాల్ 4. ఫైలోక్వినోన్

**10. మెరాస్మస్ వ్యాధి లక్షణం కానిది?**
1. నిస్సత్తువ, బలహీనంగా ఉండడం
2. కీళ్ళవాపు
3. కండరాలలో పెరుగుదల లోపం
4. శరీరంలోని కణాంతర అవకాశాలలో నీరు చేరడం

**11. ఫోలిక్ ఆసిడ్ లోపం వలన కలిగే లక్షణం కానిది?**
1. ల్యూకోసైట్ల సంఖ్య తగ్గిపోవడం
2. నీటి విరేచనాలు
3. జ్ఞాపకశక్తి తగ్గుదల
4. డయేరియా

**12. కేవలం వృక్ష సంబంధిత ఆహార పదార్థాలలోనే లభించు విటమిన్లు**
1. ఆస్కార్బిక్ ఆమ్లం, టోకోఫెరల్
2. ఆస్కార్బిక్ ఆమ్లం, కాల్సిఫెరాల్
3. రెటినాల్, పెల్లో క్వినోన్, పాంటోథెనిక్ ఆమ్లం
4. రెటినాల్, ఆస్కార్బిక్ ఆమ్లం, పాంటోథెనిక్ ఆమ్లం




**13. గరిష్ట కిరణజన్య సంయోగక్రియ స్థానాన్ని కనుగొన్నది?**
1. జాన్ ఇంజన్ హెూస్
2. జూలియస్ వాన్‌శాక్
3. ఎంగల్ మెన్
4. రాబర్ట్ హిల్

**14. అనీమియా వ్యాధికి కారణమయ్యే విటమిన్లు**
1. పైరిడాక్సిన్, ఫోలిక్ ఆసిడ్, పాంటోథెనిక్ ఆమ్లం
2. ఫోలిక్ ఆసిడ్, సయనకోబాలమిన్, రైబోఫ్లెవిన్
3. ఫోలిక్ ఆసిడ్, పైరిడాక్సిన్, సయనకోబాలమిన్
4. పైరిడాక్సిన్, సయనకోబాలమిన్, ఫైలో క్వినోన్

**15. 'క్రైమ్' కలిగి ఉండునది?**
1. కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్
2. ప్రోటీన్, క్రొవ్వు పదార్థాలు
3. కార్బోహైడ్రేట్స్, క్రొవ్వు పదార్థాలు
4. కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్స్, క్రొవ్వు పదార్థాలు

**16. మానవునిలో ఉండు లాలాజల గ్రంథుల సంఖ్య మరియు అవి ఉండే చోటును గుర్తించుము?**
1. 3 జతల ఆస్యకుహరం 2 జతలు, గ్రసని ఒక జత
2. 3 జతలు ఆస్య కుహరం 2 జతలు, అంగిలి ఒక జత
3. 3 జతల ఆస్యకుహరం ఒక జత, గ్రసని 2 జతలు
4. 4 జతలు ఆస్య కుహరం 2 జతలు, గ్రసని 2 జతలు

**17. పురుషులలో వంధ్యత్వం, స్త్రీలలో గర్భస్రావ సమస్యలకు ఏ విటమిన్ లోపం కారణం?**
1. రెటినాల్ 2. కాల్సిఫెరాల్
3. టోకో ఫెరాల్ 4. ఫైలోక్వినోన్

**18. కాలేయము మరియు క్లోమగ్రంధి స్రావాలు జీర్ణవ్యవస్థలోని ఈ భాగంలోనికి తెరుచుకుంటాయి?**
1. జీర్ణాశయం 2. ఆంత్రమూలం
3. చిన్నప్రేగు 4. పెద్దప్రేగు

**19. క్లోమరసంలో ఉండే ఎంజైములు?**
1. ట్రిప్సిన్, అమలైజ్, లైపేజ్
2. పెప్సిన్, ట్రిప్సిన్, అమలైజ్, లైపేజ్
3. ట్రిప్సిన్, అమలైజ్, లైపేజ్, పెప్టిడేస్
4. పెప్సిన్, ట్రిప్సిన్, అమలైజ్, లైపేజ్, పెప్టిడేస్

**20. మానవునిలో జీర్ణక్రియ ప్రారంభం అయ్యే మరియు అంతమయ్యే భాగాలు వరుసగా?**
1. నోరు మరియు పెద్దప్రేగు
2. నోరు మరియు చిన్నప్రేగు
3. ఆస్యకుహరం మరియు చిన్నప్రేగు
4. ఆస్యకుహరం మరియు పెద్దప్రేగు

**21. క్రొవ్వుల జీర్ణక్రియలో పాల్గొనే జీర్ణరసాలు?**
1. జఠరరసం, పైత్యరసం, క్లోమరసం
2. పైత్యరసం, క్లోమరసం, ఆంత్రరసం
3. జఠరరసం, పైత్యరసం, ఆంత్రరసం
4. పైత్యరసం, ఆంత్రరసం, జఠరరసం, క్లోమరసం

**22. క్రింది వానిలో సరైన వాక్యాన్ని ఎంచుకొనుము.**
1. పత్రహరితంలో హరితరేణువు ఉంటుంది.
2. హరితరేణువులో పత్రహరితం ఉంటుంది
3. పత్రహరితంలో క్లోరోఫిల్ ఉంటుంది
4. క్లోరోఫిల్‌లో పత్రహరితం ఉంటుంది.

**23. కాంతిచర్యలో ఏర్పడు అంత్యపదార్థాలు?**
1. $O_2$, ATP
2. ATP, NADPH, Glucouse ($C_6H_{12}O_6$)
3. $O_2$, ATP, NADPH
4. $O_2$, ATP, NADPH, Glucouse.

**24. మానవుని జీర్ణవ్యవస్థలో ప్రొటీన్ల జీర్ణక్రియ జరిగే చోటు?**
1. జీర్ణాశయం, చిన్నప్రేగు
2. ఆంత్రమూలం, చిన్నప్రేగు
3. జీర్ణాశయం, ఆంత్రమూలం, చిన్నప్రేగు
4. ఆస్యకుహరం, జీర్ణాశయం, ఆంత్రమూలం, చిన్నప్రేగు

**25. జీర్ణవ్యవస్థలోని ఈ భాగాలలో కలిగే తిరోగమన పెరిస్టాలిక్ చలనాల వలన వాంతి కలుగును.**
1. ఆహారవాహిక
2. జీర్ణాశయం, చిన్నప్రేగు
3. ఆహారవాహిక, జీర్ణాశయం
4. ఆహారవాహిక, జీర్ణాశయం, చిన్నప్రేగు

**26. పరాన్నజీవులను గుర్తించుము.**
ఎ. అమీబా బి. కస్కుట
సి. పేరమీషియం
డి. బద్దెపురుగు
ఇ. జలగ
ఎఫ్. కుక్కగొడుగు (పుట్టగొడుగు)
1. బి,డి,ఇ 2. ఎ,సి,ఎఫ్
3. ఎ,బి,సి,డి,ఎఫ్ 4. ఎ,బి,సి,ఇ,ఎఫ్

**27. ఏ రంగు కాంతిలో కిరణజన్య సంయోగక్రియ గరిష్టంగా జరుగును.**
1. ఆకుపచ్చ, ఎరుపు
2. ఎరుపు, నీలం
3. ఆకుపచ్చ, నీలం
4. ఎరుపు, నీలం, ఆకుపచ్చ

**28. కిరణజన్య సంయోగక్రియలో గ్రాహ్యకశక్తి అని దేనిని అంటారు?**
1. ATP, NADPH
2. Ribulouse Biphosphate
3. NADPH, Rbulouse Biphosphate
4. ATP, NADPH, Ribulouse Biphosphate

**29. క్లోరోప్లాస్టలు మొక్కల్లో ఉండే చోటు?**
1. స్తంభకణజాలం, స్పంజికకణజాలం మాత్రమే
2. సంధాయక కణజాలం మాత్రమే
3. రక్షకకణాలు, స్తంభ, స్పంజికకణజాలం మాత్రమే
4. రక్షకకణాలు, స్తంభకణజాలం మాత్రమే

**30. నిష్కాంతి చర్యలో ...... అయాన్‌ను దేని నుండి పొందుతుంది?**
1. NADPH 2. H2O
3. Rbulouse Biphosphate 4. OH- Ion

**జవాబులు :**
1)1, 2)4, 3)1, 4)3, 5)2, 6)3, 7)2, 8)2, 9)3, 10)4, 11)3, 12)1, 13)3, 14)3, 15)1, 16)2, 17)3, 18)2, 19)1, 20)3, 21)2, 22)3, 23)3, 24)3, 25)3, 26)1, 27)2, 28)1, 29)3, 30)1



D. Sai Sree Reddy
Content Writer

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 17- మార్చి 23**

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్, విద్యా విభాగాన్ని రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించేందుకు కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు.
- పాకిస్తాన్ త్వరలో క్రిప్టోకరెన్సీ ట్రేడింగ్‌ను చట్టబద్ధం చేయనుంది.
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దేశంలోని 5 లక్షల మందికి పైగా వలసదారుల తాత్కాలిక నివాస హెూదాను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు.
- హమాస్ మిలిటరీ ఇంటెలిజెన్స్‌తోపాటు హమాస్ నిఘా, టార్గెటింగ్ యూనిట్‌లకు అధిపతిగా ఉన్న ఒసామా తబాషను అంతమొందించినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) ప్రకటించింది.
- అంతర్జాతీయ ఆనంద దినోత్సవం' (మార్చి 20) సందర్భంగా విడుదల చేసిన 'వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ 2025'లో ఫిన్లాండ్ మరోసారి నంబర్‌వన్‌గా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 147 దేశాలలోఈ సర్వే చేయగా భారత్ 118వ స్థానంలో ఉంది. గతేడాది భారత్ 126వ స్థానంలో ఉంది.
- న్యూజిలాండ్ ప్రధాన మంత్రి లక్సన్ భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు.
- ఇస్లామిక్ టెర్రరిజం ముప్పు ప్రభావం ఇటు భారత్, అటు అమెరికాతో పాటు మధ్యప్రాశ్యంలోని పలు దేశాలపై ఉందని, ఉగ్రవాదం అంతమొందించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కలసికట్టుగా పనిచేస్తున్నారని తులసీ గబ్బర్డ్ చెప్పారు.
- ప్రముఖ చిత్రకారుడు ఎంఎఫ్ హుసేన్ పెయింటింగ్‌ను న్యూయార్క్‌లో వేలం వేయగా 13.8 మిలియన్ డాలర్లకు (రూ.118 కోట్లు) అమ్ముడు పోయింది.
- అమెరికాకు చెందిన నిఘా సంస్థ సీఐఏ 1960లో భారత్‌లో రహస్య కార్యకలాపాలు సాగించింది. దీనికోసం ఢిల్లీ, కోల్‌కతాల్లో ప్రత్యేకంగా స్థావరాలు ఏర్పాటు చేసినట్టు వెలుగులోకి వచ్చింది.
- ఇప్పటివరకు 388 మంది భారతీయులను అమెరికా నుండి బహిష్కరించి స్వదేశానికి తీసుకువచ్చారని భారత ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది.

## రాష్ట్రీయం

**మార్చి 17- మార్చి 23**

- "ఆపరేషన్ గరుడ" కింద ఏపీ రాష్ట్రంలోని మెడికల్ షాప్‌లు, ఔషధ సంస్థలపై పోలీసులు దాడులు చేశారు.
- గుంటూరు సమీపంలోని లాం ఫాంలో అఖిల భారత కాటన్ వార్షిక సమావేశం జరిగింది.
- విశాఖపట్నం కొత్త మాస్టర్ ప్లాన్‌ను 4 నెలల్లో సిద్ధం చేస్తామని పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ ప్రకటించారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏప్రిల్ 3న జరగనుంది.
- రైతు రుణమాఫీకి సంబంధించి రూ.2 లక్షల వరకు రుణం ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పామని, అలాగే చేశామని వ్యవసాయశాఖమంత్రి తుమ్మలనాగేశ్వరరావు అన్నారు.
- హైదరాబాద్ హుస్సేన్‌సాగర్ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి పర్చేందుకు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టాలని హెచ్ఎండీఏ నిర్ణయించింది.
- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదన దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేస్తుందని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు.

## జాతీయం

**మార్చి 17- మార్చి 23**

- భారత పర్యటనలో ఉన్న యూఎస్ ఇంటలిజెన్స్ చీఫ్ తులసి గబ్బార్డ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ తదితర అంశాలపై చర్చించారు. తులసి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ అధ్యక్షతన జరిగిన 20 దేశాల ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారుల సంయుక్త సదస్సులో పాల్గొన్నారు.
- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనకు తాము వ్యతిరేకం కాదని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. పునర్విభజన ప్రక్రియ జనాభాను నియంత్రించిన రాష్ట్రాలను శిక్షించేలా ఈ ప్రక్రియ ఉండకూడదన్నదే తమ అభిమతమని ఆయన స్పష్టం చేశారు.
- లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను 25 ఏళ్లపాటు వాయిదా వేయాలని, ప్రస్తుతమున్న లోక్‌సభ స్థానాలను యథాతథంగా కొనసాగించాలని చెన్నైలో డీఎంకే ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. తదుపరి జేఏసీ సమావేశం తెలంగాణ రాజధాని హైదరాబాద్ జరుగుతుంది.








- సుప్రసిద్ధ హిందీ సాహితీవేత్త, కవి వినోద్ కుమార్ శుక్లా (88) 'దీవార్ మే ఏక్ ఖిడ్కీ థీ' నవలకు 2024 జ్ఞానపీఠ్ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని అందుకున్న హిందీ రచయితల్లో శుక్లా 12వ వారు కాగా, ఛత్తీసగఢ్ నుంచి జ్ఞానపీఠ్ అందుకోనున్న తొలి రచయిత.
- భారతదేశం 1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మార్కును దాటి రికార్డు సాధించింది.
- 2025 ఐపీఎల్ సీజన్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభమైంది. తొలి మ్యాచ్‌లో కోల్ కతా నైట్ రైడర్స్‌పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గెలిచింది.
- త్రిపురలో ఆ రాష్ట్ర అధికార భాషల్లో ఒకటైన కోక్ బోరోక్‌కు ప్రస్తుతం వినియోగిస్తున్న బెంగాలీ లిపి స్థానంలో రోమన్ లిపిని అమలు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది.
- పార్లమెంట్ భవన్‌లో అరకు కాఫీ స్టాల్స్ ప్రారంభంకానున్నాయి.
- కేవలం 6% ఇళ్లకు మాత్రమే మున్సిపాలిటీల నుంచి తాగడానికి నాణ్యమైన కుళాయి నీరు అందుతోందని తాజా సర్వే వెల్లడించింది
- అక్రమంగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్స్‌ను డీజీజీఐ బ్లాక్ చేసింది. ఈ సంస్థలకు చెందిన బ్యాంక్ ఖాతాలను సీజ్ చేసింది.
- వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కేరళ సీఎం పినరయి విజయన్ తెలిపారు.
- కర్ణాటక ఎమ్మెల్యేలు అందరికీ 100 శాతం జీతాలు పెరిగాయి. కొత్త వేతనాల ప్రకారం ముఖ్యమంత్రి వేతనం రూ.75,000 నుంచి 1.5 లక్షలకు, మంత్రుల వేతనం రూ.60,000 నుంచి రూ.1.25 లక్ష లకు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వేతనం రూ.40,000 నుంచి రూ.80,000కు చేరింది. పెన్షన్ రూ.50,000 నుంచి రూ.75,000కు పెంచారు.
- ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం ఈశాన్య రాష్ట్రమైన అసోంలో అమ్మోనియా ఫ్యాక్టరీని నిర్మించాలని, మహారాష్ట్రలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలని నిర్ణయం తీసుకుంది.
- చెన్నై లో తొలి ఏసీ సబర్బన్ రైలు అందుబాటులోకి రానుంది.
- ఔరంగజేబు సమాధిని తొలగించాలన్న డిమాండ్ నాగ్‌పూర్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది.

## విద్య, ఉద్యోగ సమాచారం




**లా సెట్ 2025 నోటిఫికేషన్**

ఆంధ్రప్రదేశ్ న్యాయ విద్యలో ప్రవేశం కోసం నిర్వహించే లా కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్-2025) నోటిఫికేషన్ విడుదలైంది. 2025-2026 విద్యా సంవత్సరానికి సంబంధించి 3 ఏళ్ల LLB, 5 ఏళ్ల LLB, 2 ఏళ్ల LLM పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది.

**5 జూన్, 2025న రాత పరీక్ష**

ఈ నోటిఫికేషన్ ప్రకారం అభ్యర్థులు మార్చి 25 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 27, 2025 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. 2025 ఏడాదికి లాసెట్ ప్రవేశ పరీక్షను పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహిస్తుంది. జూన్ 05, 2025న రాత పరీక్ష నిర్వహిస్తారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి 10.30 గంల వరకు ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష నిర్వహిస్తారు.


**అర్హతలు**

**మూడేళ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్‌బీ (ఆనర్స్) కోర్సులు**

మూడేళ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్‌బీ (ఆనర్స్) కోర్సుల్లో ప్రవేశాలకు 45 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత లేదా డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ-ఎస్టీలకు 40 శాతం మార్కులు ఉండాలి. ఎలాంటి వయోపరిమితి లేదు.

**ఐదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులు**

ఐదేళ్ల ఎల్ఎల్‌బీ (బీఏ ఎల్ఎల్‌బీ, బీకామ్ ఎల్ఎల్‌బీ, బీబీఏ ఎల్ఎల్‌బీ) కోర్సులో ప్రవేశాలకు 45 శాతం




మార్కులతో ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలి. ఇంటర్ సెకండియర్ చదువుతున్నవారు కూడా అర్హులే. ఓబీసీలకు 42 శాతం, ఎస్సీ-ఎస్టీలకు 40 శాతం మార్కులు ఉంటే సరిపోతుంది. ఎలాంటి వయోపరిమితి లేదు.

**రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సు**

రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సులో ప్రవేశాలకు ఎల్ఎల్‌బీ/బీఎల్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లా డిగ్రీ చివరి సంవత్సరం పరీక్షలు రాస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లిష్ మాధ్యమాల్లో ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు ఫీజు, సిలబస్ తదితర సమాచారం కోసం వివరణాత్మక నోటిఫికేసన్ చూడండి.

**ఆర్‌జేసీసెట్ 2025 నోటిఫికేషన్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఆర్‌జేసీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదలైంది.

ఈ నోటిఫికేషన్ ప్రకారం మార్చి 24 నుంచి ఆర్‌జేసీసెట్ ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభంకానున్నాయి. ఏప్రిల్ 23వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. గురుకుల జూనియర్ కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ గ్రూపుల్లో ఇంగ్లిష్ మీడియం చదవాలనుకునేవారు ఈ ప్రవేశ పరీక్ష ద్వారా ప్రవేశాలు పొందొచ్చు. ఆసక్తి కలిగిన వారు అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 040-24734899 ఫోన్ నంబరుకు పని వేళల్లో ఫోన్ చేసి సమాచారం పొందొచ్చు.

**లేటరల్ ఎంట్రీ విధానంలో పాలిటెక్నిక్**

ఐటీఐ 60 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు లేటరల్ ఎంట్రీ విధానంలో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఎల్‌పీసెట్-2025) ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమాలో నేరుగా రెండో సంవత్సరంలో ప్రవేశానికి రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తుల స్వీకరణ మార్చి 21 నుంచి ప్రారంభమైనాయి. ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 20న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

**తెలంగాణ రెవెన్యూ శాఖలో 10,954 ఉద్యోగాలు**

తెలంగాణలో రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల (GPO) పోస్టులు మంజూరు చేశారు. నియామక ప్రక్రియకు ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. ఈ నియామకాలలో గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసి వివిధశాఖలలో పనిచేస్తున్న వారి నుంచి ఆప్షన్లు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**14,236 అంగన్ వాడీ పోస్టులు**

త్వరలో 14 వేల అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో జిల్లాల వారీగా అంగన్‌వాడీ ఖాళీల భర్తీకి సంబంధించి నియామక ప్రకటన విడుదల చేస్తారు. గతంలో అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు కనీసం 10 తరగతి పాసై ఉండాలన్న నిబంధన ఉండేది. కేంద్రం జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం టీచర్‌తో పాటు హెల్పర్లకు కనీసం ఇంటర్ పాసైన అనుభవం ఉండాలి. దీంతో ఇంటర్మీడియట్ అర్హతను తప్పనిసరి చేసే అవకాశం ఉంది. అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి వయోపరిమితి 18 నుంచి 35 ఏళ్లుగా ఉండవచ్చు.

- TGSRTC లో త్వరలో 3038 మంది డ్రైవర్లు, కండక్టర్లతో పాటు కారుణ్య నియామకాలు చేపడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.